నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**హ్యోడోల్**

దక్షిణ కొరియా దేశానికి చెందిన హ్యోడోల్ అనే సంస్థ, అదే పేరుతో ఒక సామాజిక రోబోట్‌ను రూపొందించింది. వృద్ధులు, అలాగే డెమెన్షియా రోగంతో బాధపడుతున్న వాళ్లకు ఇది సాయం చేస్తుంది.

పై:– ఇది కూడా ఒక చాట్‌బాట్. భావోద్వేగానికి సంబంధించింది. అర్థవంతంగా సంభాషణలు జరుపుతుంది. కాలిఫోర్నియా కేంద్రంగా పనిచేసే అంకుర సంస్థ దీన్ని రూపొందించింది.



# వరకట్న నిషేధ చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1. **జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు రాజ్యాంగబద్ధత కల్పించిన రాజ్యాంగ సవరణ చట్టం?**
   1) 101వ రాజ్యాంగ సవరణ చట్టం– 2017
   2) 102వ రాజ్యాంగ సవరణ చట్టం– 2018
   3) 103వ రాజ్యాంగ సవరణ చట్టం– 2019
   4) 104వ రాజ్యాంగ సవరణ చట్టం– 2020

2. **కింది వెనుకబడిన తరగతుల కమిషన్‌లు, వాటిని ఏర్పాటు చేసిన సంవత్సరాలను జతపర్చండి?**
   ఎ. అనంతరామన్ కమిషన్ 1. 1967
   బి. నాగన్నగౌడ్ కమిషన్ 2. 1969
   సి. దామోదర కమిషన్ 3. 1960
   డి. సత్తనాథన్ కమిషన్ 4. 1970
   1) ఎ–1, బి–2, సి–4, డి–3
   2) ఎ–3, బి–4, సి–1, డి–2
   3) ఎ–4, బి–3, సి–1, డి–2
   4) ఎ–2, బి–4, సి–3, డి–1

3. **కింది స్టేట్‌మెంట్లలో సరైనవి గుర్తించండి?**
   ఎ. రాజ్యాంగంలోని నిబంధన 340(1) ప్రకారం రాష్ట్రపతి 1953లో మొదటి జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్‌ను ఏర్పాటు చేశారు
   బి. వీపీ సింగ్ ప్రభుత్వం రెండో జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్‌ను ఏర్పాటు చేసింది
   సి. మండల్ కమిషన్ వెనుకబడిన తరగతులకు 29 శాతం రిజర్వేషన్ కల్పించాలని సిఫారసు చేసింది
   1) ఎ సరైనది, బి, సి తప్పు
   2) ఎ తప్పు, బి, సి సరైనవి
   3) ఎ, బి సరైనవి, సి తప్పు
   4) ఎ, బి, సి సరైనవి

4. **వెనుకబడిన తరగతుల గుర్తింపునకు సంబంధించి మండల్ కమిషన్‌కు సంబంధించి సరికాని స్టేట్‌మెంట్?**
   1) సామాజికపరమైన, విద్యాపరమైన, ఆర్థికపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు
   2) సామాజిక సూచికలకు 3 పాయింట్లు, విద్యాసంబంధిత సూచికలకు 2 పాయింట్లు, ఆర్థిక సూచికలకు 1 పాయింట్ వెయిటేజీ ఇచ్చారు
   3) మొత్తం 22 పాయింట్లకు 16 పాయింట్లు పొందని కులాలను వెనుకబడిన కులాలుగా గుర్తించారు
   4) మండల్ కమిషన్ మొత్తం 3743 కులాలను వెనుకబడిన కులాలుగా గుర్తించారు

5. **ఇతర వెనుకబడిన తరగతులతో పోలిస్తే సంపదను, ఉన్నత విద్యను కలిగి సమాజంలో అభివృద్ధి చెందిన వర్గంగా పరిగణించే క్రీమీలేయర్ భావనను ప్రతిపాదించిన కమిషన్?**
   1) సత్తనాథన్ కమిషన్
   2) మల్హోత్ర కమిషన్
   3) రామ్‌నందర్ కమిషన్
   4) బీపీ మండల్ కమిషన్

6. **కేంద్ర ప్రభుత్వ స్థాయిలో వెనుకబడిన తరగతుల సంక్షేమానికి కృషిచేస్తున్న మంత్రిత్వ శాఖ?**
   1) వెనుకబడిన తరగతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ
   2) సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ
   3) బలహీన వర్గాల సంక్షేమ మంత్రిత్వ శాఖ
   4) సామాజిక న్యాయం, వెనుకబడిన తరగుతల సంక్షేమ మంత్రిత్వ శాఖ

7. **జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థికాభివృద్ధి సంస్థను ఎప్పుడు ఏర్పాటు చేశారు?**
   1) 1991 2) 1992
   3) 1993 4) 1994

8. **తెలంగాణ రాష్ట్రంలో మొదటి వెనుకడిన తరగతుల కమిషన్ చైర్మన్?**
   1) వకుళాభరణం కృష్ణమోహన్
   2) బీఎస్ రాములు
   3) జస్టిస్ కే పుట్టుస్వామి
   4) సదానంద గౌడ్

9. **ఉన్నికృష్ణన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు విషయంలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ఏ అంశానికి సంబంధించింది?**



   1) ఉద్యోగాల భర్తీకి సంబంధించి రిజర్వేషన్లు 33 శాతానికి మించరాదు
   2) ఉద్యోగాల భర్తీకి సంబంధించి రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదు
   3) వెనుకబడిన తరగతులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ గరిష్ఠంగా 27 శాతానికి మించరాదు
   4) షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు 25 శాతానికి మించరాదు

10. **విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే ఇతర వెనుకబడిన తరగతుల విద్యార్థులకు మహాత్మాజ్యోతిరావు పులే ఓవర్సీస్ విద్యానిధి ద్వారా అందించే ఆర్థిక సహాయం?**
    1) రూ.10 లక్షలు 2) రూ.15 లక్షలు
    3) రూ.20 లక్షలు 4) రూ.25 లక్షలు

11. **ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా ప్రయోజనం పొందేవారు?**
    1) కల్లుగీత కార్మికులు
    2) చేనేత కార్మికులు
    3) మత్స్యకారులు
    4) నాయీ బ్రాహ్మణులు

12. **స్టేట్‌మెంట్స్**
    ఎ. తెలంగాణలో అత్యంత వెనుకబడిన తరగతుల కార్పొరేషన్‌ను 2017లో ఏర్పాటు చేశారు
    బి. అత్యంత వెనుకబడిన తరగతుల జాబితాలో 35 కులాలను చేరుస్తూ 2018లో జీవో విడుదల చేశారు
    సి. తెలంగాణలో అగ్రవర్ణ పేదలకు (ఎకనామికల్లీ వీకర్ సెక్షన్) విద్య, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించడానికి సంబంధించిన మార్గనిర్దేశకాలను 2021లో విడుదల చేశారు
    **సరైన సమాధానాన్ని గుర్తించండి?**
    1) ఎ తప్పు, బి, సి సరైనవి
    2) ఎ సరైనది, బి, సి తప్పు
    3) ఎ, బి, సి సరైనవి
    4) ఎ, బి, సి తప్పు

13. **తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు కల్పిస్తున్న రిజర్వేషన్ శాతం?**
    1) 29 2) 30 3) 25 4) 27

14. **నీరా పాలసీ ద్వారా ప్రయోజనం పొందేవారు?**
    1) గిరిజనులు 2) షెడ్యూల్డ్ కులాలు
    3) గౌడ కులస్థులు 4) చేనేత కులాలు

15. **సరికాని అంశాన్ని గుర్తించండి?**
    1) చేనేత మిత్ర– చేనేత కార్మికులకు రూ.100 కోట్ల మూల నిధిని ఏర్పాటు చేశారు
    2) చేనేత లక్ష్మి– పొదుపు ద్వారా చేనేత వస్త్రాలను రాయితీపై అందించడం
    3) నేతన్నకు చేయూత– చేనేత కార్మికుల్లో పొదుపును ప్రోత్సహించి వారికి సామాజిక భద్రతను కల్పించడం
    4) తెలంగాణ ప్రభుత్వం టెక్స్‌టైల్, అపరెల్ పాలసీ కాలం 2018 నుంచి 2023 వరకు

16. **చట్టం, సంవత్సరాలను జతపర్చండి?**
    ఎ. హిందూ వివాహ చట్టం 1. 1956
    బి. హిందూ వారసత్వ చట్టం 2. 1961
    సి. ప్రత్యేక వివాహ చట్టం 3. 1955
    డి. ప్రసూతి సౌకర్యాల చట్టం 4. 1954
    1) ఎ–1, బి–2, సి–3, డి–4
    2) ఎ–4, బి–3, సి–1, డి–2
    3) ఎ–3, బి–1, సి–4, డి–2
    4) ఎ–3, బి–1, సి–2, డి–4

17. **వరకట్న నిషేధ చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?**
    1) 1961, జూన్ 1
    2) 1961, జూలై 1
    3) 1961, ఆగస్టు 1
    4) 1961, సెప్టెంబర్ 1

18. **సరికాని స్టేట్‌మెంట్‌ను గుర్తించండి?**
    1) విశాఖ వర్సెస్ స్టేట్ ఆఫ్ రాజస్థాన్ కేసు (1997) విషయంలో సుప్రీంకోర్టు 100 మంది లేదా అంతకంటే ఎక్కువ మహిళలు పని చేస్తున్న ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్, ప్రభుత్వేతర సంస్థల్లో మహిళల రక్షణ పట్ల యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని తీర్పునిచ్చారు
    2) 18 సంవత్సరాల్లోపు వయస్సుగల పిల్లలను బాలలుగా పరిగణించి వారిపై జరిగే లైంగిక దాడులు, వేధింపులు, పోర్నోగ్రఫీ నుంచి బాలలను రక్షించే లక్ష్యంతో 2012లో లైంగిక నేరాల నుంచి బాలల రక్షణ చట్టాన్ని రూపొందించారు
    3) పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధం, నిషేధం, పరిష్కార చట్టాన్ని 2013లో రూపొందించారు
    4) నేర న్యాయ (సవరణ) చట్టాన్ని 2013లో రూపొందించారు

19. **అద్దె గర్భాల (సరోగసీ) వ్యాపారాన్ని నియంత్రించే సరోగసీ (నియంత్రణ) చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?**
    1) 2020 2) 2021
    3) 2022 4) 2023

20. **ఉషా మెహ్రా కమిషన్ ఏ అంశానికి సంబంధించింది?**
    1) మహిళలకు సామాజిక, ఆర్థిక రాజకీయ సాధికారత
    2) నిర్భయ సంఘటన బాధ్యులను శిక్షించడం, మహిళల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలను సూచించడానికి
    3) సరోగసీ బాధిత మహిళల ఆరోగ్య, ఆర్థిక భద్రత
    4) రూ.10 కోట్లతో నిర్భయ నిధి ఏర్పాటు

21. **స్టేట్‌మెంట్స్**
    ఎ. తెలంగాణలో మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 181
    బి. తెలంగాణ ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం స్వాభిమాన్ స్ఫూర్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. దీనిలో భాగంగా ట్రాన్స్‌జెండర్లకు జ్యూట్ బ్యాగులు కుట్టడంలో శిక్షణ అందించి, వారికి ఉపాధి కల్పించడం కోసం ఒక తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేశారు
    **సరైన సమాధానాన్ని గుర్తించండి?**
    1) ఎ సరైనది, బి తప్పు
    2) ఎ తప్పు, బి సరైనది
    3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

22. **సంరక్షణ, రక్షణ అవసరమైన బాలల సంక్షేమాన్ని పర్యవేక్షించడం కోసం రూపొందించిన పోర్టల్?**
    1) తెలంగాణ స్టేట్ చైల్డ్ ప్రొటెక్షన్ అండ్ వేల్ఫేర్ పోర్టల్
    2) తెలంగాణ స్టేట్ చైల్డ్ ప్రొటెక్షన్ సాఫ్ట్‌వేర్ పోర్టల్
    3) తెలంగాణ స్టేట్ చైల్డ్ వెల్ఫేర్ పోర్టల్
    4) తెలంగాణ స్టేట్ చైల్డ్ డెవలప్‌మెంట్ పోర్టల్

22. **హం సునేంగీ నారీకి బాత్ నినాదంతో సింగిల్ విండో విధానం ద్వారా మహిళల సంక్షేమానికి కృషి చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2010లో ప్రారంభించిన కార్యక్రమం?**
    1) మిషన్ నారీ శక్తి (జాతీయ మహిళా శక్తి మిషన్)
    2) మిషన్ పూర్ణశక్తి (జాతీయ మహిళా సాధికారత మిషన్)
    3) మిషన్ భారత్ నారీ పూర్ణశక్తి (జాతీయ మహిళా మిషన్)
    4) మిషన్ వందేమాతరం (జాతీయ మహిళాముక్తి మిషన్)

23. **2011 జనాభా లెక్కల ప్రకారం మహిళల అక్షరాస్యతకు, లింగ నిష్పత్తికి సంబంధించి రాష్ట్రాల వరుస క్రమంలో సరికాని స్టేట్‌మెంట్‌ను గుర్తించండి?**
    1) మహిళా అక్షరాస్యత ఎక్కువ గల రాష్ట్రాలు వరుసగా గోవా, మిజోరం, కేరళ
    2) మహిళా అక్షరాస్యత తక్కువ గల రాష్ట్రాలు వరుసగా జార్ఖండ్, రాజస్థాన్, బిహార్
    3) స్త్రీ పురుష నిష్పత్తి ఎక్కువ గల రాష్ట్రాలు వరుసగా తమిళనాడు, కేరళ
    4) స్త్రీ పురుష నిష్పత్తి తక్కువ గల రాష్ట్రాలు వరుసగా సిక్కిం, ఒడిశా

24. **స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనం అందించాలని పేర్కొంటున్న రాజ్యాంగ నిబంధన?**
    1) 39(ఎ) 2) 39(బి)
    3) 39(సి) 4) 39(డి)

25. **మహిళల అవసరాలను తీర్చడానికి ఉద్దేశించిన వివిధ పథకాలను సమన్వయపరచడానికి ఒక సమగ్ర యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి 1995లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం?**
    1) మహిళా సమృద్ధి యోజన
    2) ఇందిరా మహిళా యోజన
    3) ఇందిరాగాంధీ మహిళా సమృద్ధి యోజన
    4) మిషన్ ఉమెన్ శక్తి

26. **కింది అంశాలు, సంవత్సరాలను జతపర్చండి?**
    ఎ. మెక్సికో అంతర్జాతీయ మహిళా సదస్సు 1. 1953
    బి. బీజింగ్ అంతర్జాతీయ మహిళా సదస్సు 2. 1976
    సి. కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి 3. 1975
    డి. మహిళా సంక్షేమం, అభివృద్ధి బ్యూరో 4. 1995
    1) ఎ–4, బి–3, సి–2, డి–1
    2) ఎ–2, బి–4, సి–4, డి–1
    3) ఎ–3, బి–4, సి–1, డి–2
    4) ఎ–1, బి–2, సి–3, డి–4

27. **స్టేట్‌మెంట్స్**
    ఎ. దేశంలో మొదటి మహిళా పట్టభద్రులు (గ్రాడ్యుయేట్స్)– కాదంబని గంగూలి, చంద్రముఖి బసు
    బి. పాశ్చాత్య విద్యను అభ్యసించిన మొదటి భారతీయ మహిళలు– ఆనంద్ గోపాల్ జోర్ష, కాదంబని గంగూలి
    సి. దేశంలో మొదటి మహిళా విశ్వవిద్యాలయాన్ని డీకే కార్వే 1920లో స్థాపించారు
    **సరైన సమాధానాన్ని గుర్తించండి?**
    1) ఎ సరైనది, బి, సి తప్పు
    2) ఎ తప్పు, బి, సి సరైనవి
    3) ఎ, బి సరైనవి, సి తప్పు
    4) ఎ, బి, సి సరైనవి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1–2, | 2–3, | 3–1, | 4–3, |
| 5–1, | 6–2, | 7–2, | 8–2, |
| 9–2, | 10–3, | 11–3, | 12–3, |
| 13–1, | 14–3, | 15–4, | 16–3, |
| 17–2, | 18–1, | 19–2, | 20–2, |
| 21–3, | 22–1, | 22–2, | 23–4, |
| 24–4, | 25–2, | 26–3, | 27–3 |

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్–1 అధికారుల సంఘం
9849186827

